# POLITICAL SCIENCE - HUMAN RIGHTS DAY (2021 - 2022)

## రాజ్యాంగంపై అవగాహన

**మంగళ్‌హాట్, నవంబర్ 26(ఆంధ్రజ్యోతి):** పంద్రాగస్టు, గణతంత్ర్య దినోత్సవ విషేశాలతో పాటు రాజ్యాంగ దినోత్సవం గురించి యువత తెలుసుకోవాలని ఐసీఎస్ఎస్ఆర్ న్యూ ఢిల్లీ ప్రతినిధి ప్రొఫెసర్ పీవీ రావు అన్నారు. శుక్రవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోఠి విమెన్స్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చేసి మాట్లాడారు. రాజ్యాంగాన్ని రూపొందించడం మొదలు కొని అమలు చేసే వరకు ఎంత మంది మహానుభావులు ఉన్నారనే అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజ్జులత, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కవిత, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ ఇన్‌చార్జి హెడ్ డాక్టర్ అరుణ పరిటీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ పీవీ రావు



సిటీ కాలేజీలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న రాజకీయ విశ్లేషకుడు మోహన్ రావు

### సిటి కళాశాలలో..

**చార్మినార్ నవంబర్ 26(ఆంధ్రజ్యోతి):** సిటీ కాలేజీలో రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలన శాస్త్రం శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యవక్తగా విచ్చేసిన విశ్రాంత ఆచార్యులు, రాజకీయ విశ్లేషకులు డా.పి.మోహన్ రావు రాజ్యాంగం మూల సూత్రాలు వాటి ప్రాధాన్యాన్ని, అంబేడ్కర్ కృషి దార్శనికత గురించి వివరించారు. సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ డా. బాల భాస్కర్ రాజ్యాంగం గురించి విద్యార్థులు తెలుసుకోవాలని, అందుకు రాజ్యాంగంపై ఒక సర్టిఫికెట్ కోర్సును ప్రవేశపెడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ తిరుపతి, డాక్టర్ శంకర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

### రాజేంద్రనగర్‌లో..

**రాజేంద్రనగర్, నవంబర్ 26(ఆంధ్రజ్యోతి):** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను వివిధ సంఘాలు, పార్టీలు, ప్రజలు స్మరించుకున్నారు. సర్కిల్‌లో టీఆర్ఎస్ నాయకుడు పలుగుచెరువు మహేశ్, బీజేవైఎం రాజేంద్రనగర్ డివిజన్ నాయకుడు మాగణి శివ కుమార్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవజ్యోతి యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పి.ఈశ్వర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### కలెక్టరేట్‌లో..

**హైదరాబాద్ సిటీ, నవంబర్ 26(ఆంధ్రజ్యోతి):** నగరంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని

---

### ప్రభుత్వ సిటీ కళాశాలలో..

చార్మినార్: ప్రభుత్వ సిటీ కళాశాలలో శుక్రవారం రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలన శాస్త్రం ఆధ్వర్యంలో రాజ్యాంగం దినోత్సవం నిర్వహించారు. విశ్రాంత ఆచార్యులు, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పి.మోహన్‌రావు, అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ తిరుపతి, డాక్టర్ శంకర్ కుమార్ పాల్గొన్నారు.

సాక్షి హైదరాబాద్
Sat, 27 November 2021
https://epaper.sakshi